జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 21 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 6

# రైతుల ఆర్థిక అభివృద్ధికే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం




• ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**పినపాక, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ పని పథకం ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ నే అని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పినపాక మండలం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఉపాధి హామీ కార్మికులకు పనిముట్లు పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం

మిగతా 2 లో...




# ప్రభుత్వ లక్ష్యాలను సాధించడానికి బ్యాంకర్లు సహకరించాలి

• జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి:** రాష్ట్రప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో భాగంగా సంబంధిత వర్గాలకు సకాలంలో రుణాలు అందజేసి బ్యాంకర్ లు సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రీణాల్ శ్రేష్ఠ తో కలిసి జిల్లాలో ఉన్న బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వశక్తి సంఘాల రుణాలు రికవరీ, పీఎం స్వానిధి రుణాలు,ఎఫ్.పి.ఒల ఏర్పాటు , ఇతర అంశాల పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత సంవత్సరం 2291 కోట్ల రూపాయల పంట రుణ లక్ష్యానికి సెప్టెంబర్ చివరి వరకు రూ.409.55 కోట్లు, 1416.09 కోట్ల రూపాయల వ్యవసాయ టర్మ్ రుణాలకు గాను 342.31 కోట్ల రుణాలు అందించామని అధికారులు తెలిపారు.రైతు రుణాల పంపిణీ అంశంపై బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ , స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తక్కువ పంట రుణాల పంపిణీ గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. స్వయం శక్తి సంఘాలకు చేపల పెంపకం యూనిట్లు, కౌజు పిట్టల పెంపకం తదితర యూనిట్ల స్థాపనకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని, నిర్దేశించిన లక్ష్యాలకు తక్కువగా రుణాలు

మిగతా 2 లో...

# బాలికల భవిష్యత్తు భద్రంగా ఉండాలంటే ఆత్మరక్షణ విద్య అవసరం – ఐటిడిఏ పీఓ రాహుల్




**భద్రాచలం ,సెప్టెంబర్ 20,ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలోని డిగ్రీ కళాశాలలో శనివారం మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన బాల బాలికల ఆత్మరక్షణ శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ, బాలికలు చదువుతో పాటు మార్షల్ ఆర్ట్స్, సెల్ఫ్ డిఫెన్స్ వంటి శిక్షణలు నేర్చుకోవడం భవిష్యత్తులో, కష్టసమయాల్లో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఘన స్వాగతం అనంతరం, శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, మహిళా సాధికారత ఆధ్వర్యంలో అందిస్తున్నకరాటే, మార్షల్ ఆర్ట్స్ వంటి శిక్షణలు విద్యార్థులకు ధైర్యం, ఆత్మవిశ్వాసం నింపుతాయని, విపత్కర పరిస్థితుల్లో సమాజంలో ధైర్యంగా ముందడుగు వేయడానికి తోడ్పడతాయని చెప్పారు. 15 రోజులపాటు శిక్షణ పొందిన విద్యార్థులు ప్రతిరోజూ సాధన చేయాలని, నేర్చుకున్న విద్యను కష్టసమయంలోనే

మిగతా 2 లో...

# పోషణ మాసోత్సవాలు విజయవంతం చేయాలి

• కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈనెల 17 నుండి వచ్చే నెల 16 వరకు నిర్వహించనున్న "పోషణ మాసోత్సవాలు" విజయవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం పోషణ మాసోత్సవాల నిర్వహణ పై ఐడిఓసి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల అధికారులు, ఇతర సంబంధిత విభాగాల అధికారి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నెల రోజుల పాటు నిర్వహించే ఈ మాసోత్సవాల ప్రధాన లక్ష్యం గ్రామస్థాయిలో ప్రజల్లో పోషకాహారంపై అవగాహన కల్పించడం, గర్భిణీ మహిళలు, బాలింతలు, చిన్నపిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు, ఈ సందర్భంగా ఆయన సూచించిన

మిగతా 2 లో...

# భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



• స్వామి వారికి స్వర్ణ పుష్పార్చన, నిత్యకల్యాణం

**భద్రాచలం, సెప్టెంబరు 20,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్ సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో భద్రాచలం

మిగతా 2 లో...

## రైతుల ఆర్థిక అభివృద్ధికే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం

(మొదటి పేజీ తరువాయి...)

చిన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, నిరుపేదలు ఆదాయ ఆర్జనతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఉపాధి కూలీలకు నిరంతరం పని కల్పించే లక్ష్యంతో ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ తాతారావు, ఎంపీడీవో సునీల్ కుమార్, తహసిల్దార్ గోపాలకృష్ణ, అగ్రికల్చర్ ఏవో వెంకటేశ్వర్లు, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు మధు, అడవి శాఖ అధికారి వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ గుమ్మడి వినీత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, మాజీ సర్పంచులు గోగ్గల నాగేశ్వరరావు, తోలం కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కొర్సా ఆనంద్, నియోజకవర్గ మైనార్టీ నాయకులు బషీరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, ఉడుముల లక్ష్మారెడ్డి, 23 గ్రామ పంచాయతీల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలికల భవిష్యత్తు భద్రంగా ఉండాలంటే ఆత్మరక్షణ విద్య అవసరం – ఐటిడిఏ పీఓ రాహుల్



(మొదటి పేజీ తరువాయి...)

ఉపయోగించుకోవాలని సూచించారు. ఆత్మరక్షణ విద్య సమాజంలో సురక్షితంగా జీవించడానికి అవసరమని, దాన్ని దుర్వినియోగం చేయరాదని బాలికలకు సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ మాట్లాడుతూ, ఆగస్టు 29 నుండి సెప్టెంబర్ 16 వరకు 15 రోజులపాటు ఎక్స్పర్ట్ షేక్ హర్షద్ ఆధ్వర్యంలో కరాటే, మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. బాలికలు ఎంతో ఆసక్తితో పాల్గొని రక్షణకు కావలసిన నైపుణ్యాలు అలవర్చుకున్నారని, మహిళా భద్రతపై అవగాహన పెంచుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ రఘు సుమా, వైస్ ప్రిన్సిపాల్ హవేల, అకడమిక్ కోఆర్డినేటర్ హిమజ, మహిళా సిబ్బంది కపిల భారతి, సమీరా, శ్రీలత, పర్యవేక్షకురాలు రేవతి, పూర్ణిమ, కల్పన, శరణ్య, పావని, భవాని తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసోత్సవాలు విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

ముఖ్య కార్యకలాపాలలో అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల బరువు, ఎత్తు కొలవడం, తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేయడం, ,బాలామృతం కిశోర బాలికలకు వైద్య పరీక్షలు, తల్లిపాల ప్రాధాన్యత, కిచెన్ గార్డెన్ ఏర్పాట్లు, పరిశుభ్రత పాటించడం, పోషకాహారాల ప్రదర్శనలు వంటి విభిన్న కార్యక్రమాలు ఉన్నాయన్నారు, ఇవి గ్రామస్థాయిలో ప్రజల్లో పోషణ అవసరంపై అవగాహన పెంచి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు, అనంతరం డిఆర్డిఏ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సురక్షత, పోషణ, సత్తా, స్నేహ సేఫ్టీ న్యూట్రిషన్ ఎంపవర్మెంట్ ఆఫ్ హెల్త్ కార్యక్రమంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగంగా 11 నుండి 14 సంవత్సరాల బాలికలు అపార్ కార్డుల నమోదు కార్యక్రమం. 15 నుండి 18 సంవత్సరాల గల బాలికల కు హై స్కూల్ , కళాశాలలో చేర్పించు కార్యక్రమాలు వారికి విద్య, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, ,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాలను సాధించడానికి బ్యాంకర్లు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి...)




అందించిన అన్ని బ్యాంకులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న 3 నెలల కాలంలో 500 యూనిట్ల స్థాపనకు బ్యాంకర్లు సహకరించాలని ఆ దిశగా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లక్ష్యసాధనకు బ్యాంకర్లు సహకరించకపోతే ఉపేక్షించేది లేదని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లకు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామీణ ప్రాంతంలో బ్యాంకర్లకు అందాల్సిన గ్రూపు వివరాలు వెంటనే అందజేసేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పట్టణాలలో సైతం మెప్మా బృందాల వివరాలు బ్యాంకులకు అందించి రుణాలు మంజూరి జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. జిల్లా ప్రజలు అభివృద్ధి కోసం చేపట్టే యూనిట్ల స్థాపనకు అన్ని బ్యాంకులు సహకరించాలని యూనిట్లు స్థాపించడానికి ప్రజలు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారని దానికి అనుగుణంగా రుణ సదుపాయం కల్పించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని బ్యాంకర్లను కలెక్టర్ ఆదేశించారు. చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం యూనిట్లని బ్యాంకర్లందరూ సందర్శించే విధంగా ఒకరోజు ప్రణాళిక ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యాచందన, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, మెప్మా పీడీ రాజేష్, వివిధ బ్యాంకు మేనేజర్లు , సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## 30 ఏళ్ల సేవలకు అవమానం

- 9వ రోజుకు చేరిన డైలీ వేజ్ వర్కర్ల సమ్మె
- జీ.ఓ.64 రద్దు చేసి పాత వేతనాలు చెల్లించాలి
- హెల్త్ కార్డులు, ఎక్స్గ్రేషియా, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలి
- సమ్మెతో ఆశ్రమ పాఠశాలల్లో అవ్యవస్థ
- వర్కర్ల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలి



**టేకులపల్లి,సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి:** మూడు దశాబ్దాలుగా ఆశ్రమ పాఠశాలల్లో కన్నబిడ్డల్లాంటి గిరిజన విద్యార్థులకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్న డైలీ వేజ్ వర్కర్లు ఇప్పుడు న్యాయమైన డిమాండ్ల కోసం ఉద్యమ బాట పట్టారు. వారి సమ్మె ఇప్పటికే తొమ్మిదో రోజుకు చేరింది. పాత వేతనాలను తగ్గించి ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా మార్చడం తీవ్ర అన్యాయం అని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. "వెంటనే జీ.ఓ.64ను రద్దు చేసి పాత వేతనాలను చెల్లించాలి. హెల్త్ కార్డులు జారీ చేయాలి. మరణించిన వర్కర్ల కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించి, 25 లక్షల ఎక్స్గ్రేషియా, 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యాలు అందించాలి" అని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఆశ్రమ పాఠశాలలు పూర్తిగా డైలీ వేజ్ వర్కర్లపై ఆధారపడి నడుస్తున్నాయి. వారిని రెగ్యులరైజ్ చేయాల్సిన సమయంలో ఔట్సోర్సింగ్ గా మార్చడం తగదని నాయకులు హెచ్చరించారు. సమ్మె కారణంగా పాఠశాలలలో భోజనాల సరఫరా, హాస్టల్ గదులు, తరగతి గదులు, టాయిలెట్లు, పరిసరాల పరిశుభ్రత తీవ్రంగా దెబ్బతిన్నాయని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేశారు. దసరా సెలవుల అనంతరం వర్కర్లు విధుల్లో చేరకపోతే పరిస్థితి మరింత దారుణంగా మారి, విద్యార్థులు ఉండలేని పరిస్థితి వస్తుందని ఉపాధ్యాయులు హెచ్చరించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎ.కిషన్, కె.ఎర్రయ్య,డి.వీరన్న,ఎం.శ్రీనివాసరావు, బి.వీరన్న, బి.కస్నా నాయక్, టి.రామారావు, ఎం.రాంబాబు, కె.బిక్షమయ్య, బి.శ్రీవాణి, జి.బిచ్చ,డి.స్వామి, జానయ్య పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

(మొదటి పేజీ తరువాయి...)

దేవస్థానం ఈవో దామోదర్రావు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేయగా దేవస్థానం తరపున జ్ఞాపికను, తీర్థ ప్రసాదాలను ఈవో దామోదర్రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబ, వైదిక సిబ్బంది పాల్గొన్నారు. స్వామి వారికి స్వర్ణ పుష్పార్చన, నిత్య కల్యాణం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి శనివారంను పురస్కరించుకొని స్వామి వారికి ఆర్జిత సేవలో భాగంగా స్వర్ణ పుష్పార్చన నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ వేద ఆశీర్వచనంను వైదిక సిబ్బంది నిర్వహించారు.

## గంజాయితో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):** టూ టౌన్ సిఐ ఉత్తర్వులు మేరకు ఎస్సై ఎం మనీషా వారి సిబ్బందితో శనివారం గరీబ్ పేట వైపు పెట్రోలింగ్ వెళుచుండగా సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఇరువురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగా పోలీసు వారిని పట్టుకొని విచారించగా, ఎండి షారుక్ ,వయసు 26 కులం ముస్లిం వృత్తి వెల్డింగ్ వర్క్ ముర్రేడు బ్రిడ్జ్ ఓల్డ్ డిపో ఏరియా కొత్తగూడెం , కందుల అనిల్ కుమార్, వయసు 39 కులం ఎస్సీ మాల వృత్తి ఆటో డ్రైవర్ లక్ష్మీ టాకీస్ బ్యాక్ సైడ్ నాగయ్య గడ్డ రామవరం, చెందిన వారు కాగా వారి వద్ద ప్లాస్టిక్ కవర్లో న్యూస్ పేపర్ చుట్టి 100 గ్రాములు గంజాయి ఉన్నదని, దానిని భద్రాచలంలో చర్ల రోడ్లో చేపల మార్కెట్ వద్ద నివసించే రమేష్ అని వ్యక్తి వద్ద కొనుగోలు చేసుకుని ఇరువురు వ్యక్తులు సమ్మక్క సారలమ్మ గద్దల వద్ద త్రాగుటకు మరియు చిన్న చిన్న పొట్లాలు చేసి గంజాయి త్రాగే వారికి అమ్ముకొనుటకు రాగా పోలీసులు అరెస్ట్ చేశారు.టూ టౌన్ సీఐ డి. ప్రతాప్ కేసు నమోదు చేసి ఇద్దరిని రిమాండ్ తరలిస్తున్నట్లు తెలిపారు.

## దుర్మార్గంగా ప్రవర్తించారు



**అశ్వారావుపేట, సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి:** ఆదివాసీల విషయంలో అటవీ అధికారుల దుర్మార్గంగా వ్యవహరించారని చేతికి అందిన పంటను ధ్వంసం చేసి రాక్షస ఆనందం పొందారని ఆదివాసీ సేన నాయకులు మండిపడ్డారు. శనివారం అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ లో అటవీ అధికారులపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ సేన జిల్లా నాయకులు వగ్గేల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని వాగోడుగూడెం గ్రామంలో ఆదివాసీలు వేసుకున్న పత్తి పంటను అటవీ అధికారులు దుర్మార్గంగా పీకు వేశారని, ఇటువంటి చర్యలకు పాల్పడ్డ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి, సుమన్, బాబురావు, కణితి వెంకటేష్, సోయమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**దమ్మపేట, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** దమ్మపేట మండలంలోని ఏ.జి.హెచ్.ఎస్. పాఠశాల, దుర్గం గొల్లగూడెంలో శనివారం బతుకమ్మ పండుగను ఎంతో వైభవంగా, సందడిగా నిర్వహించారు.తెలంగాణ ఆడబిడ్డల ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రతీకగా నిలిచే ఈ పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సమిష్టిగా జరుపుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సి.హెచ్. చంద్రకళ దీపం వెలిగించి, బతుకమ్మను ప్రారంభించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె విద్యార్థులు, ఉపాధ్యాయులను ఉత్సాహపరుచుతూ స్వయంగా బతుకమ్మ చుట్టూ చేరి పాటలు పాడారు.ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ద్వారా మన సంప్రదాయాలను పిల్లలకు పరిచయం చేసి, వారిలో సాంస్కృతిక ఆచారాలను పెంచడం చాలా అవసరమని ఆమె సూచించారు. "బతుకమ్మ పండుగను పాఠశాల స్థాయిలో జరపడం ద్వారా పిల్లల్లో సాంప్రదాయాలపై అవగాహన పెంపొందించడమే కాకుండా, వారిలో సామూహిక భావన, సృజనాత్మకత, ఐక్యత వంటి విలువలు పెంపొందుతాయి" అని వివరించారు.విద్యార్థులు తమ చేతుల మీదుగా పూలతో అలంకరించిన అందమైన బతుకమ్మలను తయారు చేసి పల్లె పదాలతో పాటలు పాడుతూ నృత్యాలతో వేదికను మంత్ర ముగ్ధం చేశారు. రంగు రంగుల పూలతో సృష్టించిన బతుకమ్మలు, విద్యార్థుల సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచాయి. పల్లె పాటలతో వేదిక మార్మోగగా, పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంలో కళకళలాడింది.ఈ సందర్భంగా విద్యార్థులు పాడిన పాటలు, చేసిన నృత్య ప్రదర్శనలు అందరి మనసులను హత్తుకున్నాయి. పాఠశాల ప్రాంగణం పూల వాసనలతో, పల్లె గీతలతో, చిరునవ్వుల హడావుడితో ఒక సాంస్కృతిక పండుగ వేదికగా మారింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు అందరూ ఒక తాటిపై కలసి సంబరాలు జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగ ద్వారా కొత్త తరానికి విలువలు చేరవేయగలుగుతున్నామన్న సంతోషాన్ని వారు వ్యక్తం చేశారు.

## శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో ముందస్తు బతుకమ్మ వేడుక



**చర్ల, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం తేగడ లో గల శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో ముందస్తు దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ముందస్తు దసరాని చిన్నారులు అందరూ కలిసి చాలా కోలాహలంగా ఆట పాటలతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ చేరి కోలాటాలాడి ఎంతో సంబరంగా జరుపుకున్నారు. అనంతరం రావణ దహనం చేశారు బతుకమ్మ ప్రకృతి పండుగ అని రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మని పెట్టి ప్రకృతిని పూజిస్తూ చేసుకునే పండుగ అని బతుకమ్మ ప్రకృతితో మనకున్న అనుబంధానికి ప్రతీక అని బతుకమ్మ తెలంగాణ సంస్కృతి అని స్కూలు ప్రధానోపాధ్యాయులు వివరించారు. అలానే స్కూల్ ఆవరణలో రావణ దహనం చేయటం జరిగిందని రావణ దహనంలో ప్రతి ఒక్క విద్యార్థి కూడా వారి ఒక్క చెడు అలవాటుని ఒక కాగితం మీద రాసి వాటిని విడిచిపెడుతున్నట్టుగా ఆ మంటల్లో దహనం చేశారు అని శ్రీ సరస్వతి విద్యానికేతన్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు లిఖిత వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు అరుణ, పూజ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## ఎక్సలెంట్ భాష హైస్కూల్లో అంబరానంటిన బతుకమ్మ సంబరాలు





**పినపాక, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ లో గల ఎక్సలెంట్ బాషా హై స్కూల్ నందు శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఎక్సలెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ ముందస్తు బతుకమ్మ సంబరాల కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు రకరకాల పూలను కోసి తెచ్చి బతుకు అమ్మ అని పూలను దైవంతో పూజించడమే బతుకమ్మ పండుగ అని అన్నారు. ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపు ఉంది అని అన్నారు. జమ్మి చెట్టుకు పూజ చేసి, దుర్గాదేవిని ఆరాధిస్తూ, రకరకాల పూలతో చేసిన బతుకమ్మలను తొమ్మిది రోజులు నీటిలో నిమజ్జనం చేస్తారని అన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు తీసుకొచ్చిన తంగేడు తామర బంతి మొదలగు పూలను ఒక దగ్గర చేర్చి పాఠశాలలోని ఉపాధ్యాయినులు బతుకమ్మ పండుగ విశిష్టతను వివరిస్తూ రకరకాల పూలతో బంగారు బతుకమ్మను అందంగా చేయించినారు. అందరూ కలిసి బతుకమ్మలను గద్దె చుట్టూ ఉంచి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యము చేస్తూ ఆనందంగా బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. డీజే పాటలతో పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు నృత్యం చేస్తూ చేస్తుండడంతో పాఠశాల వాతావరణం కోలాహలంగా మారి పండుగ వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఖాదర్ షరీఫ్, డైరెక్టర్లు యాకూబ్ షరీఫ్ , ముక్కు నరసారెడ్డి ,బండారు నరేంద్ర ,ప్రిన్సిపల్ సురేష్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో వివరాలు క్యాటగిరి వారీగా తయారు చేస్తున్నాం

- తహసిల్దార్ గోపాల కృష్ణ



**పినపాక, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ఎన్నికల అధికారి, భద్రాద్రి జిల్లా కలెక్టర్ ల ఆదేశానుసారం2022 – 2025 ఓటర్ల జాబితాలోని ఓటర్ల వివరాలను కేటగిరీల వారీగా తయారు చేస్తున్నామని పినపాక తహసిల్దార్ గోపాల కృష్ణతెలియజేశారు. శనివారం పినపాక తహసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. క్యాటగిరి – ఎ లో 2002 మరియు 2005 ఓటర్ల జాబితాలో పేరు నమోదు అయిన వారు, క్యాటగిరి – బీలో ఓటర్ల జాబితాలో పేర్లు లేకుండా ఉండి 01– 07–1987 కంటే ముందు జన్మించిన వారు, క్యాటగిరి – సీ లో 1987 నుండి 2004 సంవత్సరాల మధ్య జన్మించిన వారు, క్యాటగిరి – డీ లో 2004 తర్వాత జన్మించిని విభజిస్తున్నామని తెలిపారు. ఈ ఏబిసిడి కేటగిరీలో వచ్చిన సంఖ్య మొత్తం వాటర్ జాబితాలో ఓటర్ల సంఖ్యకు సరిపోయే విధంగా బిఎల్వోల సహాయంతో పూర్తిస్థాయిలో పని నిర్వహిస్తున్నామని తెలిపారు. తుది నివేదికను రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారికి, జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని తెలియజేశారు.

## పినపాక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు




**పినపాక, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి ):** పినపాక మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం నాడు ఘనంగా ముందస్తు ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. విద్యార్థినీలు వివిధ రంగుల పూలతో అందమైన, ఎత్తైన బతుకమ్మలను పేర్చారు. విద్యార్థినీ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కలిసి కోలాటం , నృత్యాలు చేశారు. తదుపరి విద్యార్థులకు బతుకమ్మ, దసరా పండుగల విశిష్టతను ఉపాధ్యాయులు తెలియపరిచారు. సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 03 వరకు ప్రభుత్వ పాఠశాలకు దసరా సెలవులు ప్రకటించినందున ఈ రోజు ఈ సంబరాలు జరుపుతున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు కె రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామిరెడ్డి, రాంబా బు, కేశవరావు, గాంధి తదితరులతో పాటుగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రివేణిలో బతుకమ్మ సంబురాలు



**కొత్తగూడెం, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** త్రివేణి పాఠశాలల ముందస్తుగా శనివారం బతుకమ్మ సంబురాలకు జరిపారు. విద్యార్థిని విద్యార్థులు పలు రకాల పూలతో బతుకమ్మను ఆలంకరించి సంప్రదాయ దుస్తులతోపాటు తొమ్మిది అమ్మవారి అవతారాలు ప్రతిభింబించేలా వేషాధారణలతో పిల్లలు ఆకట్టుకున్నారు. భక్తి ప్రవక్తులతో పాటు బతుకమ్మ విశిష్టతను ఇనుమడింపజేసేలా ఆనందోత్సాహాలు వెల్లువిరిసాయి. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రకృతిలో మమైకమై మానవ జీవన సౌఫల్యానికి దిక్సూచిలని, ఆనందత్సోహాలతో ఉత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి. సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ మరియు వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ సంబురాలు



**చర్ల, సెప్టెంబర్ 20: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం మండల పరిధిలోని చీమలపాడు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎస్ శేషు ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు విద్యార్థులందరికీ బతుకమ్మ పండుగ విశిష్టతను ప్రాధాన్యతను వివరిచారు. పిల్లలచేత రంగురంగుల పూలను సేకరించి ఆ పూలతో బతుకమ్మను అలంకరిచారు. ఈకార్యక్రమంలో పిల్లలు ఉత్సహంగా పాల్గొని బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ ఆనందం భరింతగా పాల్గుంటూ సంస్కృతి సంప్రదాయలకు అద్దం పట్టారు. ఈకార్యక్రమంలో సహో పాధ్యాయులు ఈసం. చంద్రయ్య, గ్రామస్థులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాని జూగా కార్యక్రమం ప్రారంభం

- వనరక్షణ కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ మోహనరావు



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ (జూగా) కార్యక్రమాన్ని సారపాక ఎంపీ డీసీఎల్ విభాగం ఆధ్వర్యంలో ఇరవెండి గ్రామంలో శనివారం టీజీ ఎన్పీడీసీ ఎల్ డైరెక్టర్ మోహన్ రావు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ ఇంజనీరింగ్ ఆపరేషన్ కొత్తగూడెం, డిప్యూటీ ఇంజనీరింగ్ ఆపరేషన్ భద్రాచలం, డిప్యూటీ ఇంజనీరింగ్ టెక్నికల్ సర్కిల్ ఆఫీస్ కొత్తగూడెం, డిప్యూటీ ఇంజనీరింగ్ ఆపరేషన్ పాల్వంచ, డిప్యూటీ ఇంజనీరింగ్ ఆపరేషన్ కొత్తగూడెం, డిప్యూటీ ఇంజనీరింగ్ నిర్మాణ & ఎంఆర్టీ కొత్తగూడెం అధికారులు, కార్మికులు మరియు యూనియన్ల సభ్యులు పాల్గొన్నారు. పనుల ప్రారంభం అనంతరం డైరెక్టర్ మోహనరావు భద్రాచలం డి ఈ కార్యాలయం ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించి, వనరక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను డీఈ జీవన్ కుమార్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సీనియర్ ఇంజనీరింగ్ సురేందర్, ఏడిఈ వేణు ఏ.ఇ. రాజారావు, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్లు పాల్గొన్నారు. ఎన్పీడీసీఎల్ సారపాక విభాగం గ్రామాభివృద్ధి, వనరక్షణ, సామాజిక బాధ్యతలపై కృషి కొనసాగిస్తోంది.

## ముందస్తుగా ఎంపీపీఎస్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**టేకులపల్లి, సెప్టెంబర్20, ప్రజాజ్యోతి :** దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలకు దసరా సెలవులు ప్రకటించడంతో పాఠశాల చివరి రోజు అయిన శనివారం ఎంపీపీఎస్ వాగోడ్డుతండ పాఠశాలలో చిన్నారులు బతుకమ్మను పేర్చి పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ఆటపాటలతో సందడి చేశారు. బాలికలు బతుకమ్మలను పేర్చి ఆనంద ఉత్సవాలతో ఆటలు ఆడి, పాటలు పాడి సంబరాలు జరుపుకున్నారు. ఉపాధ్యాయులు బానోత్ లక్ష్మ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెయింట్ పాల్స్ పాఠశాలలో ప్రీ దసరా వేడుకలు

**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి:** స్థానిక సెయింట్ పాల్స్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రీ–దసరా వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. అబ్రహం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. విద్యార్థులు దసరా ఉత్సవాల ప్రాముఖ్యతను వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అందరికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దసరా ఉత్సవాలు విజయానికి ప్రతీక అని, విద్యార్థులు తమ జీవితంలో ఎదురయ్యే ప్రతీ అవరోధాన్ని అధిగమించి ఎన్నో విజయాలను సాధించా లన్నారు. డైరెక్టర్ ఎస్. రాజేష్ విద్యార్థులను అభినందిస్తూ, వారికి ఆశీర్వచనం, విజయదశమి శుభాకాంక్షలు అందజేశారు.



# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం చెయ్యాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి:** ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ , మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం తదితర అంశాల పై సమీక్షించారు, ఇందులో భాగంగా కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం జరగాలని ప్రభుత్వం ప్రాధాన్యత అని అన్నారు, కమిటీ సభ్యులు ప్రతి కేసును పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి,ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయ సూపరింటెంట్ హనుమంతరావు, కార్యాలయ సిబ్బంది, కమిటీ సభ్యులు సామ్యా నాయక్, లక్ష్మీ బాయి, చాట్ల రవి కుమార్, లకావత్ వెంకటేశ్వర్లు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## యువత, మహిళలకు లయన్స్ క్లబ్ లో సభ్యత్వం కల్పించండి

- డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్మోహన్ రేపాల



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్20, ప్రజా జ్యోతి:** లయన్స్ క్లబ్ లో యువతకు మహిళలకు సభ్యత్వం ఇచ్చి ప్రోత్సహించాలని డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్మోహన్ రేపాల అన్నారు. శనివారం జిల్లా 320E ఆధ్వర్యంలో హరిత హోటల్‌లో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్లబ్ సేవా కార్యక్రమాలు సమాజ అభివృద్ధికి కీలకం అని చెప్పి, ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, ఇతర సేవా రంగాలలో మరిన్ని ప్రాజెక్టులు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు కమల రాజశేఖర్, కార్యదర్శి సిద్ధారెడ్డి, కోశాధికారి రామారావు, యోగి సూర్యనారాయణ, కురిచేటి శ్రీనివాస్, సిద్దులు, పల్లింటి దేశప్ప, పరిమి సోమశేఖర్, చావా లక్ష్మీనారాయణ, రామలింగేశ్వరరావు, గాదె మాధవరెడ్డి, వెంకటచారి, బివి రమణారెడ్డి, ఉమాశంకర్ నాయుడు, నరసింహాచారి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల హాస్టల్లో బతుకమ్మ సంబురాలు



**భద్రాచలం ,20 సెప్టెంబర్ ,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో శుక్రవారం వసతి గృహ సంక్షేమ అధికారి స్వరాజ్యం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలందరూ బతుకమ్మ సంబురాలు విజయవంతంగా నిర్వహించి ఆనందంగా ఆటపాటలతో ఉల్లాసంగా నిర్వహించారు. అలాగే పట్టణంలోని మదర్ థెరిస్సా డిగ్రీ కళాశాల, త్రివేణి, నన్నపనేని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీ బాలికల పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు.



## సిపిఐ జాతీయ మహాసభలకు 9 మంది ప్రతినిధులు

- కేంద్రపరిధిలోని జిల్లా సమస్యలను తీర్మానంగా ప్రవేశపెడతాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**కొత్తగూడెం, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):** ఈ నెల 21 నుంచి ఐదు రోజుల పాటు పంజాబ్ రాష్ట్రంలోని చండీఘర్లో జరగనున్న సిపిఐ జాతీయ మహాసభలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి తొమ్మిది మందికి అవకాశం లభించింది. ఎంపికైన ప్రతినిధులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్ రావు, నరాటి ప్రసాద్, సారెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, దేవరకొండ శంకర్ శనివారం చండీఘర్కు బయలుదేరివెళ్లారు, రాష్ట్ర పార్టీ కోటానుంచి కొత్తగూడెంకు చెందిన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రతినిధిగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ రాష్ట్రంలోని కోల్బెల్ట్ ప్రాంతాల్లో ప్రతిపాదనలో వున్న నూతన బొగ్గుగనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అదేవిధంగా మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీపథకం, వన్ ఆఫ్ సెవెంటీ చట్టం అమలు, కార్మిక చట్టాల, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, గ్రామీణ ప్రాతంలో గిరిజన, గిరిజనేత పేదల భూ సమస్యలు, విమానాశ్రయం, జిల్లాలో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు వంటి వాటిపై జిల్లా తరుపున తీర్మానం ప్రవేశపెడతామని తెలిపారు.

## మార్గదర్శనిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

- బతుకమ్మ ఆటపాటలతో అలరించిన విద్యార్థినిలు

**ఇల్లెందు, సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి:** పట్టణంలోని మార్గదర్శిని స్కూల్ లో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆదివారం నుంచి దసరా సెలవులు కావడంతో ముందస్తుగా పాఠశాలలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. విద్యార్థినిలు పోటాపోటీగా చక్కగా బతుకమ్మలను పేర్చి పాఠశాలకు తీసుకువచ్చారు. అనంతరం పాఠశాలలో బతుకమ్మ పాటలతో విద్యార్థినిలు నృత్యం చేస్తూ సంతోషాన్ని వ్యక్తపరిచారు. తెలంగాణ ఆడపడుచులకు అతి పెద్ద పండుగ బతుకమ్మ వేడుకల్లో విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో ఆకట్టుకున్నారు. పట్టణంలోని మార్గదర్శిని స్కూల్ లో బతుకమ్మ వేడుకలను మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ లు ప్రారంభించారు. నేటి సమాజంలో సెల్ ఫోన్లు, టీవీలకు పరిమితమవుతున్న విద్యార్థులకు సాంప్రదాయ యుతంగా పండుగల గొప్పతనాన్ని తెలియజేసేందుకు వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సింగరేణి అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రజల ప్రాణాలకు ముప్పు

- ప్రాణాంతక వ్యాధులతో తల్లడిల్లుతున్న ప్రజలు
- రాజుపేట, విఠల్ రావు నగర్, కోటకట్ట గ్రామాలను నిర్వాసిత ప్రాంతాలుగా గుర్తించాలి
- ఆర్ & ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి
- సురక్షిత ప్రాంతాలకు తక్షణమే తరలించాలి
- మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు
- సింగరేణి, తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా
- నిర్వాసిత ఉద్యమానికి సంపూర్ణ మద్దతు :సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా






**మణుగూరు, సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి):** సింగరేణి అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లిందని, దుమ్ము, ధూళి వల్ల ప్రజలు ప్రాణాంతక వ్యాధులతో తల్లడిల్లుతున్నారని మాజీ ఎంపీ డా. మిడియం బాబురావు ఆందోళన వ్యక్తం చేశారు.శనివారం రాజుపేట, విఠల్ రావు నగర్, కోటకట్ట గ్రామాల ప్రజలు మా గ్రామాలను నిర్వాసిత ప్రాంతాలుగా గుర్తించాలని, ఆర్ & ఆర్ ప్యాకేజీ ఇచ్చి, సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సిపిఎం మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి జిఎం కార్యాలయాన్ని మరియు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎస్ ఓ టు జిఎం శ్రీనివాస చారికీ, తహశీల్దార్ అద్దంకి నరేష్ లకు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ డా. మిడియం బాబురావు పాల్గొని మాట్లాడారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట, విఠల్ రావు నగర్, కోటకట్ట గ్రామాల ప్రజలు మణుగూరు ఓపెన్ కాస్ట్ గని వలన దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీకే వన్ గని 1974 సంవత్సరంలో ప్రారంభించారని, ప్రారంభానికి ముందు నుండే రాజుపేట, విఠల్ రావు నగర్, కోటకట్ట గ్రామాలలో సుమారు 1000 కుటుంబాల ప్రజలు నివసిస్తున్నారని అన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి మణుగూరు ఓపెన్ కాస్ట్ బ్లాస్టింగ్ వలన ఈ గ్రామాల్లోని ఇండ్లు బీటలు బారుతూ కొన్ని ఇండ్లు శిథిలావస్థకు వచ్చినటువంటి పరిస్థితి ఉందన్నారు.అంతే కాకుండా బొగ్గు లారీల రవాణా అతివేగం వలన దుమ్ము, దూళి ఇండ్లపై పడడంతో ఇళ్లల్లో ఉన్న పలు రకాల పండ్ల చెట్లు నాశనమౌతున్నాయని విచారం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో దుమ్ము,ధూళి వలన ఇప్పటికే అనేక మంది ఊపిరితిత్తులు, గుండె, చర్మవ్యాధులు భయంకరమైన ప్రాణాంతక వ్యాధులతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురౌతున్నారని పేర్కొన్నారు. ఊపిరితిత్తుల, గుండె జబ్బులతో ఇప్పటికే కొంత మంది మరణించిన దుస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రాణాంతక జబ్బులతో ప్రజలు ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయించి వైద్యం చేయించుకుంటూ లక్షల రూపాయలు ఆర్థికంగా నష్టపోతున్న పరిస్థితి ఉందన్నారు. బొగ్గు లారీల రవాణా సందర్భంగా అనేక మంది ప్రజలు మరియు మూగజీవాలు మరణించిన పరిస్థితి కూడ ఉందన్నారు. మణుగూరు ఓసి వల్ల వచ్చే దుమ్ము, ధూళితో ప్రజల ప్రాణాలకే ముప్పు ఉందని వాపోయారు. ఇటీవల కాలంలో మళ్లీ రాజుపేట గ్రామానికి చుట్టూ ఉన్న భూములను సింగరేణి యాజమాన్యం భూ సేకరణ చేయడం జరుగుతుందని, దానితో మరింత ప్రమాదం వాట్టిల్లుతుందని పేర్కొన్నారు. కాబట్టి ఈ మూడు గ్రామాలను నిర్వాసిత గ్రామాలుగా తక్షణమే గుర్తించి ఆయా గ్రామాల్లోని ప్రజలకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఆర్ & ఆర్ ప్యాకేజీ ఇచ్చి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### నిర్వాసిత ఉద్యమాన్ని ఉధృతం చేయండి : మచ్చా

నిర్వాసిత ఉద్యమాన్ని ఉదృతం చేయాలని,నిర్వాసిత ప్రాంతాల ప్రజలు నిర్వహించే పోరాట కార్యక్రమంలో పాల్గొనాలని, ఇందుకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజుపేట గ్రామం మా సింగరేణి భూమేనంటూ అధికారులు అనడం సబబు కాదన్నారు. మణుగూరులో పీకే వన్ బొగ్గు గని ఏర్పాటుకు ముందు నుండే అక్కడ గ్రామం ఏర్పడి అనేక ఏళ్ళ నుండి ప్రజలు నివసిస్తుంటే సింగరేణి అధికారులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం తగదన్నారు. రాజుపేట గ్రామంలో విద్యుత్ శాఖ విద్యుత్ సౌకర్యాలు కల్పించిందని, మున్సిపాలిటీ అధికారులు ఇంటి పన్నులు వసూళ్ళు చేస్తున్నారని అప్పుడు లేని సింగరేణి భూమి ఇప్పుడు ఎలా అవుతుందని ప్రశ్నించారు. నిర్వాసిత ప్రాంత ప్రజలంతా పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉండి పోరాటాలు చేయలని పిలుపునిచ్చారు. మీ న్యాయమైన సమస్య పరిష్కారం ఐయ్యేంత వరకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు,సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, కోడిశాల రాములు, బొల్లం రాజు, నైనారపు నాగేశ్వరరావు, పరువు ప్రభాకర్, నరసింహారావు, అనిత, బావుసింగ్, ఆది లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రావిటీ ప్రీమియర్ స్కూల్లో పండుగ వాతావరణం

- * ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు



**టేకులపల్లి, సెప్టెంబర్20, ప్రజాజ్యోతి:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను టేకులపల్లిలోని గ్రావిటీ ప్రీమియర్ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయినులు ఘనంగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు.భక్తిశ్రద్ధలు, ఆనందోత్సవాల మధ్య జరిగిన ఈ వేడుకలు ఆయా పాఠశాలల్లో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బోడ పుణ్యా నాయక్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకోవడం చాలా ఆనందాన్నిచ్చిందని వారు అన్నారు. బతుకమ్మ ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేస్తూ మీరు కూడ ముందు వచ్చి మన సంస్కృతి సాంప్రదాయాలను విడనాడకుండా ఇటువంటి కార్యక్రమాలను, సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి బ్రహ్మచారి పాఠశాల డైరెక్టర్ గంగ సహోపాధ్యాయులు సుధాకర్, భవాని, సునీత, లలిత, సరస్వతి, రజిత, రేణుక, కావ్య, సుశీల, మంగ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.<

# మునగ సాగును పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్. _

- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వి సుబ్బారావు



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ,జిల్లా పర్యటనలో భాగంగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వి సుబ్బారావు లు కలిసి అశ్వాపురం బూర్గం పహాడ్ మండలాలలో వారు పర్యటించారు, ఈ సందర్భంగా బుర్గంపహడ్ మండలంలోని ఇరవెండి గ్రామ పంచాయతీ పరిధిలో తాజరాణి లలిత కుమారి ఫిష్ ఫార్మింగ్ యూనిట్ను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు, యూనిట్ మొత్తం విలువ రూ. 5,00,000గా, ఇందులో సబ్సిడీ రూ. 1,75,000, రుణం రూ. 3,00,000, వాటా ధనం రూ. 25,000గా ఉందని, యూనిట్ పి ఎం జి పి పథకం కింద ఏర్పాటు చేయబడిందని లబ్ధిదారు వివరించారు. అనంతరం నాగినేనిప్రోలు గ్రామ పంచాయతీని సందర్శించి, పంచాయతీ కార్యాలయం, అంగనావాడి కేంద్రాలు, ప్రైవేట్ పాఠశాలలో ఎంపీపీ ఎస్ పాఠశాలల్లో విద్యార్థుల పరిస్థితులు, ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాల శుభ్రత , ఇతర సౌకర్యాలను పరిశీలించారు. అంగన్ వాడి కేంద్రాల్లో పిల్లలకు సరైన పోషకాహారం, 14–18 వయస్సు గల యువతకు పాఠశాలల్లో సదుపాయాల ను పరిశీలించారు. అనంతరం అశ్వపురం మండలంలోని నెల్లిపాక బంజర గ్రామ పంచాయతీ పరిధిలో ఎం రామకృష్ణ మునగా తోటను పరిశీలించి, పంట దిగుబడి, మార్కెట్ సౌకర్యాలు , పంటకు అందుతున్న ఇతర సహాయాలు గురించి రైతుతో చర్చించారు.ఈ పర్యటన ద్వారా మండలాల పంచాయతీలు, విద్యా, సాంఘిక,వ్యవసాయ,సంక్షేమ రంగాల్లోని సౌకర్యాలను పరిశీలించడం,సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు, ఈ పరిశీలనలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన , ఎంపీడీవో లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆదివాసీల సత్తా చాటుదాం

- చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి... ఆదివాసి జేఏసీ
- నియోజకవర్గ కేంద్రంలో నేడు ఆదివాసీల ర్యాలీ



**అశ్వారావుపేట, సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి:** రాజ్యాంగం ప్రకారం చట్టబద్ధతలేని లంబాడి, సుగాలి, బంజారాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని రాష్ట్ర ఆదివాసి కమిటీ నాయకుల పిలుపు మేరకు నేడు నియోజకవర్గ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆదివాసీ సంఘం జేఏసీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీల న్యాయమైన పోరాట ఆకాంక్షను ప్రభుత్వాలు గుర్తించాలని, ఆదివాసి బిడ్డల అస్తిత్వం హక్కుల కోసం రాజ్యాంగబద్ధమైన ఆదివాసి రిజర్వేషన్ల కోసం పోరాటం కొనసాగిస్తామన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఐదు మండలాల ఆదివాసి బిడ్డలతో నేడు భారీ ర్యాలీ నిర్వహించనున్నామని, ఈ ర్యాలీలో ఆదివాసి 9 తెగలైనా గోండ్, కోయ, నాయకపోడు, పర్ధాన్, కోలాం, ఆంధ్, తొటీ, కొండ రెడ్డి, చెంచు సంబంధించిన ఆదివాసిలు పాల్గొంటారన్నారు. ప్రతి ఆదివాసి బిడ్డ ఆకుపచ్చని కండువ,జెండా హాజరు కావాలని పిలుపునిచ్చారు.

# 28న భద్రాచలంలో జరిగే ధర్మ యుద్ధ మహాసభను జయప్రదం చేయండి

- # పోస్టల్ ఆవిష్కరణ సభలో ఆదివాసీ సంఘాల పిలుపు



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి:** భద్రాచలంలో ఈ నెల 28న జరగబోయే భద్రాచలం ధర్మ యుద్ధ మహాసభను జయప్రదం చేయాలని ఆదివాసీ సంఘాలు పిలుపునిచ్చాయి. శనివారం ధర్మ యుద్ధ మహాసభకు సంబంధించిన సన్నాహక సమావేశంలో జేఏసీ చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలన్న ఒకే నినాదంతో ఆదివాసీలందరూ ముందుకు రావాలన్నారు. అదివాసీల విద్య, ఉపాధి, భూహక్కులు, సంస్కృతి పై లంబాడీల కారణంగా నష్టం జరుగుతున్నందున, లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. మిగతా రాష్ట్రాల్లో లంబాడీలు బీ సీ, ఎస్ సీ, ఓ బీ సీ వర్గాలుగా విభజించ బడ్డారని, కాబట్టి మన ప్రాంతంలో కూడా చట్టబద్ధ మార్పులు చేయాలని తెలిపారు. అనంతరం మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబూరావు, ఆదివాసీ జేఏసీ నాయకులు వీరభద్రం, పూనెం కృష్ణ, కుంజ శీను, పోడియం నరేంద్ర, ఇర్పా అనసూయ, గనిబోయిన శీను పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు..భవిష్యత్తు.. అంధకారాలు..

- కష్టపడి చదివితే భవిష్యత్తు బంగారు మయం-వి .శివనాయక్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ భద్రాచలం
- ఉన్నత విద్యతోనే ఉత్తమ భవిష్యత్తు- చర్ల సి ఐ .రాజువర్మ
- మాదకద్రవ్యాల బారిన పడవద్దు -పీ .వి. రమణ చర్ల ఎంఈఓ









**చర్ల, సెప్టెంబర్ 20: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శని వారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో చర్ల మండల యూత్ ఆధ్వర్యంలో మాదకద్ర వ్యాల వినియోగం సమాజంలోని విద్యార్థులపై ప్రభావానికి సంబంధించిన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ భద్రాచలం వి .శివ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా చర్ల మండల ఎంఈఓ పీ . వి. రమణ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగం పై అప్రమత్తంగా ఉండాలని చెడు వ్యసనాలు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విదేశీ సంస్కృతి ప్రభావము మన చుట్టుపక్కల ఉన్న చెడుని గ్రహించి ఆ మార్గంలోకి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు .ప్రస్తుతం మనం ఉన్న వయసులో ఏది మంచి ఏది చెడు తెలుసుకునే పరిస్థితుల్లో విద్యార్థిని విద్యార్థులు ఉండరు కాబట్టి తగు ఆలోచనలతో భవిష్యత్ మీద ప్రణాళికలు వేసుకుంటే రానున్న రోజుల్లో అందరూ ఉన్నత స్థితికి చేరుతారని చెడు వ్యసనాల బారిన పడితే జీవితాలు ప్రశ్నార్థకంగా మారతాయని అందరు ఏది మంచి ఏది చెడు ఆలోచన చేసి మంచి వైపు అడుగులు వేసి భవిష్యత్తును మంచిగా రూపుదిద్దుకోవాలని అన్నారు .

ఈ సందర్భంగా చర్ల మండల పరిధిలోని సత్యనారాయణ పురం పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య నయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల ప్రభావం మన శరీరం మీద అనేక దుష్ప్రభావాలను చూపిస్తుందని ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులు ఆలోచన చేయాలని రకరకాల మాదకద్రవ్యాలు రకరకాల చెడు ప్రభావాలని మన శరీరం మీద పనిచేస్తూ మన నాడీ వ్యవస్థను దెబ్బతీస్తాయని అన్నారు . మనం ఏ పని చేయాలన్నా మన మెదడులోని న్యూరాన్స్ న్యూరో ట్రాన్స్మిటర్లు వలన మనం ఏ పనైనా చేయగలుగుతామని ఈ మాదక ద్రవ్యాల వలన మన మెదడులోని నాడీ వ్యవస్థ దెబ్బతిని మనం ఏ పని అయితే చేయగలుగుతున్నామో ఆ పని చేయలేకపోవటము జరుగుతుంది అని రకరకాల మత్తు పదార్థాలు వల్ల రకరకాలుగా మన మెదడు పని చేస్తూ వారికి ఆరోగ్యపరంగా దుష్ప్రభావాలను చూపిస్తుందని అన్నారు .సోషల్ మీడియా , మొబైల్ ఫోన్స్ వినియోగం పెరగటం రకరకాల మాధ్యమాలలో చెడును ఎక్కువగా చూపించటం వలన ఈ వయసులో ఏది మంచో ఏది చెడో తెలుసుకోలేక కొంత మంది ఈ మాదకద్రవ్యాల బారిన పడుతున్నారని కొన్ని క్షణాల ఆనందం కోసం వారు జీవితాంతం ఆరోగ్య సమస్యలతో బాధపడాల్సిందేనని అన్నారు .కొంతమందికి మాదక ద్రవ్యాలు మత్తుని కలిగిస్తే మరికొంతమందికి మెదడుని పని చేయకుండా చేసి వారి పనులకు ఆటంకం కలిగిస్తూ ఉంటుందని మరి కొంతమందికి మెదడులోని అనేక రసాయనాలను ఉత్పత్తి చేసి దాని ప్రభావంతో మనిషి యొక్క జీవనశైలిని వారి జీవన విధానాన్ని కూడా మార్చి వేస్తుందని కావున విద్యార్థినీ విద్యార్థులు అందరూ గమనించుకొని మాదకద్రవ్యాల పై అప్రమత్తంగా ఉండి తమ భవిష్యత్తు మీద ప్రణాళికలు వేసుకొని ముందుకు సాగాలని శ్రద్దగా చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని అన్నారు .

మాదగ ద్రవ్యాల వినియోగం విద్యార్థులపై వాటి ప్రభావం మీద చర్ల మండలం సిఐ రాజు వర్మ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వయసునుండే విద్యార్థులు మాదక ద్రవ్యాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లల భవిష్యత్తుపై ముఖ్యపాత్ర పోషించేది ఇద్దరిని వారిలో ఒకరు తల్లిదండ్రులు మరొకరు ఉపాధ్యాయులు అని అన్నారు .ప్రస్తుత పరిస్థితులలో పిల్లలను మందలించటంలో అటు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు భయపడుతున్నారని తల్లిదండ్రులు మందలిస్తే పిల్లలు ఏమైపోతారో అని వారు ఉపాధ్యాయులు మందలిస్తే మమ్మలని ఏమంటారో అని వారు ఇలా రకరకాల మార్పుల వలన విద్యార్థులకు ఏది మంచో ఏది చెడో చెప్పేవారులేక కొంతమంది విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలుగా విద్యార్థి దశనుండే తయారవుతున్నారని అన్నారు .సోషల్ మీడియా మొబైల్ ఫోన్లు వాడకం ఎక్కువ అవ్వటం వలన వాటిలో ఉండే మంచి కంటే చెడుని ఎక్కువగా చూస్తూ వాటిలో ఉండే చెడుపై ఎక్కువ ప్రభావితులై వాటికి ఆకర్షితులై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు .కావున విద్యార్థులు అందరు చెడు వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని అన్నారు .ఎప్పుడైతే పిల్లలు తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మాట వింటారో వారు ఉన్నత స్థితికి చేరుకుంటారని ఎప్పుడైతే తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి చెడు పై అవగాహన కలిపిస్తారో వారిని మందలించటానికి పోలీస్ స్టేషన్ కి రావాల్సిన అవసరం ఉండదని మా సహాయం తీసుకోవాల్సిన అవసరం ఉండదని అన్నారు. ఈ విధంగా ఇక్కడ ఉన్న ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు అందరూ చెడు వ్యసనాలకి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ మంచి మార్గం వైపు పయనించి నలుగురికి ఆదర్శంగా ఉండాలని కన్న తల్లిదండ్రులకు కాలేజీకి మంచి పేరు తీసుకురావాలని వారి మాటకు విలువనిస్తూ ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు .

ఈ సందర్భంగా జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి. శివనాయక్ మాట్లాడుతూ ఇక్కడ ఉన్న ఎనిమిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థిని విద్యార్థులు అందరు చెడు మార్గాల వైపు మాదకద్రవ్యాల వైపున డ్రగ్స్ వైపున తమ దృష్టిని మళ్ల కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థి దశ నుండి క్రమశిక్షణతో కష్టపడి చదివినట్లయితే భవిష్యత్తు బంగారు మయంగా ఉంటుందని అన్నారు . పాశ్చాత్య సంస్కృతి రకరకాల మాధ్యమాల వలన చెడు ఎక్కువగా చూపించడం వలన వాటికి ఆకర్షితులైన విద్యార్థినీ విద్యార్థులు కొంతమంది ఈ మాదకద్రవ్యాలను తీసుకోవటం జరుగుతుందని దాని వలన వారి జీవితాల్లో అనేక రకాలైన మార్పులు వస్తున్నాయని అన్నారు .ప్రతినిత్యం కోర్టులో ఇలాంటి సన్నివేశాలు చూస్తూనే ఉంటానని వారు తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే కోర్టుకు వచ్చి తమ సమస్యలను చెప్పుకునే అవసరం ఉండదని ఈ మాదకద్రవ్యాల వలన వారే కాకుండా వారి కుటుంబ సభ్యులను కూడా ఇబ్బందికి గురి చేస్తూ ఉంటారని అటువంటి చెడు వ్యసనాల జోలికి విద్యార్థినీ విద్యార్థులు పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మండలంలో ఉన్న ఏ విద్యార్థిని విద్యార్థులకు అయినా ఏదైనా అవసరం ఉన్నట్లయితే భద్రాచలం కోర్టును సంప్రదించ వచ్చని అన్నారు .కోర్ట నందు ఫ్రీ లీగలైడ్ సర్వీస్ నిర్వహిస్తున్నామని ఎవరైనా పేదవారు తమ కేసుల నిమిత్తం లాయర్ ని నియమించుకోలేని పరిస్థితిలో ఉన్నట్లయితే మా ఫ్రీ లీగల్ ఎయిడ్ సర్వీస్ కి దరఖాస్తు చేసుకున్నట్లయితే వారికి ఉచితంగా వారి కేసులు వాదించేందుకు న్యాయవాదులన్నీ నియమిస్తామని అన్నారు .మీరు ఇంటర్మీడియట్ తర్వాత ఏ కోర్సులో చదవాలన్న మీకే సమస్య ఉన్న భవిష్యత్తు పైన ఎటువంటి సందేహాలు ఉన్న మీకు ఏ రకమైన సహాయ సహకారాలు కావాలన్నా పేదరికంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు ఆర్థికంగా ఆదుకునేందుకు తమ వంతుగా సహాయం అందించేందుకు కృషి చేస్తున్నామని కావున అందరూ కోర్టుకి భయం లేకుండా వచ్చి మీ సందేహాలను మా వద్ద నివృత్తి చేసుకోవచ్చని తద్వారా భవిష్యత్ కాంతిమయంగా మార్చుకోవచ్చని అనంతరం చర్ల మండల యూత్ కార్యక్రమ నిర్వాహకులు విశిష్ట అతిధులను శాలువాతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యులు అంబేద్కర్ అవులూరి సత్యనారాయణ సాధన పల్లి సతీష్ భాష్యం శారద దాట్ల సంధ్య యలమందల జగదీష్ చల్లా శివ కృష్ణ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నరేంద్ర డాక్టర్లు దివ్య నాయనా రామకృష్ణ నగేష్ మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకటరమణ ఎస్సైలు నర్సిరెడ్డి కేశవులు చర్ల మండల యూత్ సభ్యులు నరసింహారెడ్డి పరిటాల సంతోష్ కుమార్. కొట్టే నవీన్ బొబ్బిలిపాటి రవి కిరణ్ కిషోర్ రామలక్ష్మణ్ విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించిన తేగడ ఐశ్వర్య మహిళా శక్తి అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





